

చిత్రం చెప్పిన కథ

సాయం సంధ్య వేళ భానుడు తన ప్రతాపం తగ్గించి సూర్యోదయ సమయంలో లేలేత కిరణాలతో ప్రకృతి ఒడిలో పరవశించినట్లుగా ప్రకృతి ప్రేమికులను కట్టిపడేస్తుంది. సాయంత్ర వేళ సూర్యాస్తమయ సమయంలో కూలీలు భూతల్లి ఒడిలో నాట్లు వేస్తున్న సమయంలో కెమెరా కంటికి చిక్కిన చిత్రమిది. ప్రకృతి తన అందాలతో మనసును కట్టిపడేస్తుందనే దానికి ఈ చిత్రమే అందుకు నిదర్శనం...

ఫోటో చాపల శ్రీనివాస్, హాలియా.


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 25 ఆగస్టు , 2025 | పేజీలు : 06


# సాయం సంధ్య వేళ..

# కృష్ణమ్మ పరవళ్లు..





### 26 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల...

### సాగర్‌లో పర్యాటకుల సందడి

**ప్రజాపక్షం/నందికొండ:** వారం రోజులుగా శ్రీశైలం ప్రాజెక్టు నుంచి ఇంకా 416324 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతూ ఉండటంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్లను 10 అడుగుల మేర పైకి లేపి 363714 క్యూసెక్కుల నీటిని స్పీల్ వే ద్వారా దిగువకు విడుదలచేస్తున్నారు. అయితే కుడి,ఎడమ కాలువలు, ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, స్పీల్ వే తో కలిపి మొత్తం అవుట్ ఫ్లో 416324 క్యూసెక్కులు. రిజర్వాయర్ నీటిమట్టం 590 అడుగులకు గాను ఆదివారం సాయంత్రానికి 585 అడుగులుగా ఉండి పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 312.0450 టీఎంసీలకు 297.4350 టిఎంసీలుగా ఉంది.

**పర్యాటకుల సందడి:** ప్రాజెక్ట్ 26 గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతూ ఉండటంతో అందులో ఆదివారం సెలవు దినం కావడంతో సాగర్ లో పర్యాటకులతో పూర్తిగా సందడి వాతారణం నెలకొంది. సాయంత్రం సూర్యాస్తమ సమయంలో సాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల ద్వారా పాలపొంగులా జాలువారుతున్న కృష్ణమ్మ పరవళ్ళు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుంది.దీనితో ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు పర్యాటకులతో అత్యంత రద్దీగా మారటం గమనార్హం. వాహనాల రద్దీ భారీగా పెరగడంతో స్థానికంగా ఉ న్న లాంచీ స్టేషన్, ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు, జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రం, కొత్త , పాత వంతెనల వద్ద పర్యటకులతో క్రిక్కిరిసిపోవడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. పర్యాటకుల రద్దీని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ టూరిజం శాఖ నాగార్జున కొండకు లాంచీలను మూడు ట్రిప్పులు నడిపారు. ఇంకా పర్యాటకుల రద్దీ తగ్గకపోవడంతో పర్యాటకుల అభ్యర్థన మేరకు రిజర్వాయర్ లో రెండు జాలి ట్రిప్పులను నడిపారు. లాంచీలో నాగార్జునకొండకు వెళ్లిన పర్యాటకులు అక్కడి మ్యూజియంలోని విశేషాలు, బుద్ధుని అవశేషాలు, మాన్యుమెంట్స్ తదితర ప్రాంతాలను సందర్శించారు. అక్కడినుంచి సాయంత్రం వేళలో ఎత్తిపోతల, బుద్ధవనం తదితర ప్రాంతాలను సందర్శించారు. నాగార్జునకొండకు లాంచి ప్రయాణం తమకు ఎంతో ఆనందాన్ని ఆహ్లాదాన్ని కలిగించిందని ప్రయాణికులు తమ అనుభూతిని వ్యక్తపరిచారు.

## అందుబాటులో 1000 మెట్రిక్ టన్నుల యూరియా

### జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట:** జిల్లాలో నిన్నటి వరకు 1600 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉండేదని, ఆదివారం జిల్లాకు మరో 1000 మెట్రిక్ టన్నుల యూరియా క్రిబ్‌కో వాగన్ ద్వారా వచ్చిందని, దీంతో మొత్తం జిల్లాలో 2600 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చిన యూ రియాను పిఏసిఎస్‌లు, ప్రైవేట్ డీలర్లకు సరఫరా చేయడం జరుగుతుందని, దీనికితోడు జిల్లాలో 5600 లీటర్ల నానో యూరియాను అన్ని సోసైటీలు ప్రైవేట్ డీలర్ల వద్ద అందుబాటులో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడుకోవచ్చని, నానోయూరియా వాడటం వల్ల భూసారం తగ్గకుండా నత్రజనిని పైరుకు అందిస్తుందని వెల్లడించారు. రానున్న రోజుల్లో ఇఫ్కో, ఆర్సీఎఫ్ వ్యాగన్ల ద్వారా యూరి యా రానుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో వర్షాలు పడుతున్నందున వర్షపు నీరులో నైట్రోజన్ శాతం ఎక్కువగా ఉండటం వల్ల రైతులు ఎకరానికి కొంత మోతాదులో యూరియా లభిస్తుందని, రానున్న పది రోజుల్లో యూరి యా వినియోగం తగ్గించుకోవచ్చని తెలిపారు. ఇప్పటి వరకు ఈ సీజన్‌లో జిల్లాలో రైతులకు 30వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయడం జరిగిందని, రానున్న రోజులలో యూరియా అందుబాటులో ఉంచడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## గంజాయి విక్రేతల ఆరుగురు అరెస్ట్




వివరాలు మెయిన్‌లో



## ట్యాప్స్ నల్లాలు వితరణ

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో అనంతుల రామలింగయ్య సాలమ్మ వారు కట్టిన శ్రీ రామలింగేశ్వర సహిత శ్రీ శక్తి ఆంజనేయ అయ్యప్ప స్వామి దేవాలయానికి ఆదివారం నల్లాల ట్యాప్స్ వితరణ చేశారు. ఈసందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు సతీష్ శర్మ మాట్లాడుతూ శ్రీరామ్‌నగర్‌కు చెందిన చింతరెడ్డి పాపిరెడ్డి వెన్నెల దంపతుల పెళ్లిరోజుసందర్భంగా నల్లాలు, టైల్స్, ఫ్లోరింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు, అర్చకులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు కల్పించాలి...

**ప్రజాపక్షం/భువనగిరి :** తెలంగాణ ఉద్యమంలో గోసి గట్టి గొంగడేసి కుటుంబాలను సైతం ఉద్యమ సమయంలో వదిలిపెట్టి ఎన్నో వేదికలపై గొంతు విప్పి పాట పాడిన మా తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలని ఉద్యమ నిరుద్యోగ కళాకారులు సురుపంగ గణేష్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగుల విషయంలో ప్రభుత్వానికి, ఎమ్మెల్యేలకు మంత్రులకు సారధి చైర్మన్ వెన్నెల అక్క కూడా కలిసి ఉద్యోగాల విషయానికై మాట్లాడడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించి వారి యొక్క జీవనాభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శ



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల తుర్కలషాపురం గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ పురుగుల మచ్చగిరి నానమ్మ ఇటీవల మరణించడంతో ఆదివారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించి అనంతరం వస్తాకొండూరు గ్రామంలో మాజీ వైస్ ఎంపిపి మహేశ్వరం మహేందర్‌రెడ్డి తాత మరణించడంతో ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆలేరు మాజీ ఎంఎల్‌ఏ గొంగిడి సునిత, మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి వారి వెంట మండల అధ్యక్షులు ఎండి. ఖలీల్, మాజీ సర్పంచ్ బిక్షం, మల్లేష్, గ్రామశాఖ అధ్యక్షులు వెంకన్న పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** మండలంలోని కూరెళ్ల గ్రామానికి చెందిన సిపిఐ మాజీ గ్రామశాఖ కార్యదర్శి మారుపాక మల్లేష్ మృతిచెందగా వారి మృతికి సంతాపం చెప్పుతూ శ్రీ కృష్ణ సమభావన సంఘం(కూరెళ్ల) సభ్యురాలైన వారి భార్య మౌనికకు సంఘ సభ్యులు రు.5000 ఆర్థిక సహాయం అందించారు.



# పాఠ్యాంశాలలో యోగా విద్యను చేర్చాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కెజి నుండి పిజి తరగతులకు వరకు అన్ని స్థాయిలలో కూడా పాఠ్యంశాలలో యోగా విద్యను ప్రవేశపెట్టి ఆరోగ్య నవభారతాన్ని నిర్మాణం చేయాలని ప్రముఖ వైద్యులు దాచేపల్లి సందీప్‌కుమార్, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తీకుళ్ల సాయిరెడ్డి అన్నారు. సూర్యాపేట యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ స్పందన డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఇటీవల కాలంలో అదిలాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి యోగాసన స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొని నాలుగు గోల్డ్‌మెడల్స్ సాధించి గూడు నాగేశ్వరరావు, అలాగే దేశగాని ఉపేందర్ ఒక గోల్డ్‌మెడల్ సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు, యువత శారీరక, మానసిక దృడత్వాన్ని, ప్రశాంతతను సాధించాలంటే ప్రతి ఒక్కరు యోగా నేర్చుకుని ప్రతినిత్యం అభ్యాసం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది జె.శశిధర్, మాజీ కౌన్సిలర్ బండపల్లి పాండురంగాచారి, అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశగాని శ్రీనివాస్, జుట్టుకొండ నవీన్, చంద్రశేఖర్, రంగారావు,భానుప్రకాశ్, నాగిరెడ్డి, నగేష్, నామాల వీరయ్య, మల్లిఖార్జున్, భగవాన్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని శివారుప్రాంతాలు



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** శివారు ప్రాంతాలు విలీన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించి దశల వారిగా ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ లు అన్నారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలోని 14వ వార్డు స్నేహనగర్ కాలనీలో పర్యటించి వారు మాట్లాడారు. గత ప్రభుత్వంలో శివారు ప్రాంతాల అభివృద్దిని నోచుకోలేదని అన్నారు. గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా వర్షపునీరు ఖాళీ స్థలాలో నిల్వడం వల్ల దోమలు వస్తుండటంతో పిల్లల అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తర్వలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని తాత్కలికంగా నీటి నిల్వ లేకుండా ఇరిగేషన్ వారితో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని తెలిపారు. ఖాళీస్థలం యాజమానులకు సమాచారం ఇచ్చి నీళ్లు నిల్వ లేకుండా శుభ్రం చేయాలని తెలిపారు.

# డాక్టరేట్ నరాల రుక్మారావుకు నంది అవార్డు ప్రదానం




**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన డాక్టరేట్ నరాల రుక్మారావు యశోధ పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సామాజిక కార్యక్రమాలను గుర్తించి 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకుని కీర్తి ఆర్ట్స్ అకాడమి ఆర్గనైజర్ బిందులీమా ఆధ్వర్యంలో ఆదివారం హైద్రాబాద్‌లోని తెలంగాణ సరస్వతి జాతీయ స్వర్ణ నంది అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా నరాల రుక్మారావు మాట్లాడుతూ అవార్డుల ప్రధానోత్సవంలో మాజీ చైర్మన్ వేణుగోపాల చారి, దైవజ్ఞశర్మ, ఉమేష్ చంద్ర, డాక్టర్ పద్మిని చేతుల మీదుగా అవార్డును అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. యశోద పౌండేషన్ ద్వారా భవిష్యత్‌లో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పేద ప్రజల సంక్షేమానికి ఎప్పుడు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రుక్మారావును నంది అవార్డు అందుకున్నందుకు బరాఖత్‌గూడెం గ్రామ ప్రజలు, నాయకులు, బంధుమిత్రులు అభినందించారు.

# ఓబన్న ఆశయాలు వడ్డెర్లకు ఆదర్శం



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** ఓబన్న అనుసరించిన ఆశయాలు వడ్డెరలకు ఆదర్శంగా నిలుస్తాయని ప్రజాయుద్ధనౌక ఏపూరి సోమన్న అన్నారు. యాదగిరిగుట్టలో ఆదివారం ఓబన్న చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల సెప్టెంబరు 19వ తేదీన వడ్డె ఓబన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో 20 శాతం పనులు కేటాయించాలి, వడ్డెర ఫెడరేషన్కు రూ.500 కోట్ల నిధులుతో పాలకమండలి ఏర్పాటు, యాదగిరిగుట్ట దేవస్థానం నందు వడ్డెర దర్మసత్రం నిర్మించేందుకు ఎకరం భూమిని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు శివరాత్రి దానయ్య, అధ్యకుడు పల్లపు బాలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి సురేష్, సలహాదారుడు వల్లెపు నరేష్ పట్టణ అధ్యక్షుడు ఆలకుంట్ల శ్రీను, సంఘం నాయకులు శివరాత్రి స్వామి, బోదాను మహేష్, పల్లపు నగేష్, దండ్ల వెంకటయ్య పాల్గొన్నారు.




## సబ్ కలెక్టర్‌కు కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులైన 335 మందికి ఈనెల 22న డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క చేతుల మీదుగా ఉద్యోగ పత్రాలు అందుకోవడానికి కృషి చేసిన మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు ఉద్యోగాలు పొందిన లబ్ధిదారులు ఆదివారం పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సబ్ కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపడం వల్లనే తమకు ఉద్యోగ అవకాశాలు లభించాయని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు ఏ ప్రాజెక్టు ద్వారా బాధితులకు పెద్ద మొత్తంలో ఉద్యోగ అవకాశాలు జరగలేదని, తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి కావడం విశేషమన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** జాతీయ కుటుంబ ప్రయోజన పథకంకు అర్హత ఉన్న వారు వారం రోజుల్లో మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని స్థానిక తహాశీల్దార్ నరేందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న, ప్రాథమిక ఆదాయం కలిగిన 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న కుటుంబ పెద్ద పురుషుడు లేదా స్త్రీ సహజ లేదా ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో ఒకేసారి రూ. 20వేల నగదు సహాయాన్ని కుటుంబానికి అందించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు మరణించిన వ్యక్తికి సంబంధించిన మరణ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, దరఖాస్తు చేసిన కుటుంబ సభ్యునికి సంబంధించిన వ్యక్తిగత గుర్తింపు పత్రం, కుటుంబ సభ్యుని ధృవపత్రం, బ్యాంక్ ఖాతా లేదా పోస్ట్‌ఆఫీస్ ఖాతా, ఒక పాస్ ఫోటో ను జత చేసి సమర్పించాలని కోరారు.

## మట్టి విగ్రహాలే ముద్దు



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలనే వాడాలని గ్రీన్‌క్లబ్ ట్రస్టు ఆధ్వర్యంలో స్పెషల్ గ్రీన్‌వాక్ నిర్వహించారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాలు వద్దు అని, మట్టి విగ్రహాలే ముద్దు అని నినాదంతో శంకర్ విలాస్ సెంటర్ నుండి వాణిజ్య భవన్ నల్లాల బావి పొట్టి శ్రీరాములు సెంటర్, పూల సెంటర్ కూరగాయల మార్కెట్ మీదుగా ఈ వాక్ నిర్వహించారు. మట్టి విగ్రహాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నరేందర్, డాక్టర్ తోట కిరణ్, మిర్యాల వెంకటేశ్వర్లు, గుండా కిరణ్, మాడిశెట్టి శ్రీనివాస్, సోమ హేమమాలిని, మంచాల శ్యామ్, రావిరాల సురేందర్, బ్రహ్మణపల్లి శివ, తల్లాడ రామచంద్రయ్య పాల్గొన్నారు.

## ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు



**ప్రజాపక్షం/భువనగిరి :** త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక భువనగిరి కమిటీ ఆధ్వర్యం ఈ నెల 16 నుండి నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలు భువనగిరి టౌన్‌లో శ్రీ కృష్ణ భగవానుడు ప్రతిమ ఊరు ఎరిగింపు కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించి వేడుకలు ముగించారు. ఈ ఊరేగింపులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్లపల్లి రవికుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు, ప్రజలు పెద్దన పాల్గొన్నారు.



## మృతుల కుటుంబ సభ్యులకు పరామర్శ

**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోటకొండూరు మండలంలోని దిలావర్పూర్‌లో మాజీ ఎంపిటిసి రచ్చ విజయలక్ష్మి , చొప్పరి బుచ్చయ్యలు అనారోగ్యంతో మృతి చెందగా మృతుల కుటుంబ సభ్యులను ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పల్లా వెంకట్ రెడ్డి, మాజీ మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, ఆలేరు పిఎసిఎస్ చైర్మన్ మల్లేశ్, పల్లా జోగి రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు చొప్పరి గణేష్, శేఖర్, మూడుగుల శ్రీకాంత్, సీసా బాలరాజు, చెక్క ప్రసాద్, మేకల మల్లేష్, చొప్పరి మారయ్య, చెక్క అంజయ్య, సీసా అంజయ్య పాల్గొన్నారు.

## పొట్ట కిరణ్‌కు శ్రద్ధాంజలి..



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : కోతులాపురం గ్రామ మాజీ సర్పంచ్ పొట్ట సత్యం అన్న కుమారుడు కిరణ్ అకాల మరణం పట్ల సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ మృతదేహంపై పూలమాలలు వేసి తీవ్ర విషాదాన్ని వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు పొట్ట శంకరయ్య, కలకొండ సంజీవ, కొత్త కృష్ణ, యువజన నాయకుడు మారగోని నాగరాజ్, గ్రామ శాఖ కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభం

**ప్రజాపక్షం/బొమ్మలరామారం** : మండలంలోని కంచలతండా గ్రామపంచాయతీ పరిధిలో సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్‌ను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సునీత నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపిటిసి శ్రీహరి నాయక్, రవి నాయక్, కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




# యూరియా అందించడంలో కేంద్రం విఫలం



**ప్రజాపక్షం/హాలియా:** తెలంగాణ రైతాంగానికి యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు చిన్నపాక లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం హాలియాలోని సుందరయ్య భవన్లో సిపిఎం నాగార్జునసాగర్ నియోజకవర్గస్థాయి స్టడీ సర్కిల్ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శీను సమన్వయకర్తగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిన్నపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరుగుతున్న పాలన రైతులకు కష్టాలను తీసుకొచ్చి పెడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు యూరియా అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులకు న్యాయం చేస్తున్నట్టుగా చెప్పుకోవడం తప్ప ఇక్కడి ప్రజలకు ,రైతులకు ఒరిగింది ఏమీ లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కోరారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించ లేకపోవడంతో గ్రామాలలో నెలకొన్న సమస్యలని పట్టించుకునే దిక్కు లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దైద శ్రీను, కందుకూరు కోటేష్, జటావత్ రవి, నాయక్, ఆకారపు నరేష్, వెంకన్న, రమేష్ ,ధనమ్మ నాగార్జున ఇద్దయ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఎన్‌ఎఫ్‌బిఎస్ రూ. 20 వేల లబ్ధి కోసం దరఖాస్తులు

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి** : కుటుంబం ఆర్థికంగా వెనుకబడి కుటుంబ పెద్దను కోల్పోయిన వారు కేంద్రం ప్రభుత్వ పథకానికి చెందిన జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కొరకు మండల తహసీల్దార్ కార్యాలయంలో నేరుగా వచ్చి దరఖాస్తూ చేసుకోవాలని నార్కట్ పల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వరరావు శనివారం ఓ ప్రకటలో తెలిపారు.18 సంవత్సరాల వయస్సు నుండి 59 సంవత్సరాల మధ్య కుటుంబ పెద్ద మరణించి ఉండి కుటుంబాన్ని పోషించే బాధిత మహిళ కు ఈ పథకం కింద 20 వేల రూపాయల ఆర్థిక సహాయంను అందించునున్నట్లు ఆయన తెలిపారు. చనిపోయిన కుటుంబ పెద్ద 24 ఆగస్టు 2023 నుండి 23 ఆగస్టు 2025 ల మధ్య చనిపోయిన వారే లబ్ధిదారులు గా గుర్తించనున్నారు. వారికుటుంబ సంవత్సర ఆదాయం 60వేల లోపు ఉండాలి. పై అర్హతలు ఉన్న బాధిత కుటుంబాలు కుటుంబ పెద్ద మరణ ధృవీకరణ పత్రం తో పాటు దరఖాస్తు దారు బ్యాంక్ అక్కౌంట్, ఆధార్ కార్డు, రేషన్‌కార్డు జీరాక్స్ కాఫీలను జతచేసి నేరుగా మండల తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తును అందజేయాలని తెలిపారు.

# విశ్వ లింగాయత్ మ్యారేజ్ బ్యూరో వివాహ పరిచయ వేదిక

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : విశ్వ లింగాయత్ మ్యారేజ్ బ్యూరో ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని సావస్కర్ నగర్ లో గల బసవేశ్వర భవన్ వివాహ పరిచయ వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా జంగమ మహేశ్వరులచే సర్ బసవేశ్వర మహారాజ్ కు పూజలు జరిపించారు. అనంతరం అ సంఘం గౌరవ అధ్యక్షుడు ఇమ్మడి పరమేశ్, అధ్యక్షుడు పొగాకు నాగరాజు మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో నుండి వివిధ జిల్లాల నుండి అనేక మంది వివాహము కావలసిన వధూ వరులు వచ్చి తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. వధూ వరులను తామే ప్రత్యేకముగా ఒకే వేదికలో కోరుకునే మంచి కార్యక్రమం. ఇలాంటి కార్యక్రమము నల్లగొండ లో శ్రీ బసవేశ్వర భవనంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్నది. రాష్ట్ర వీర శైవ లింగాయత్ లింగ బలిజ సంఘము ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆ సంఘం కార్యదర్శి ధర్మిశెట్టి కోటి,కోశాధికారి కర్నె వర ప్రసాద్, కమిటీ సభ్యులు ఉప్పు శేఖర్, వెంబడి లింగద్వొడ్డ శాంతి కుమార్, దొడ్డ సోమరాజు,వినయ్ కుమార్, ఇమ్మడి వీరేష్, దొడ్డ వీరయ్య, కర్నె ఆనంద్ కుమార్, బత్తుల శ్రీశైలం పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి బోనాల జాతర



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేక పూజలు చేశారు. జాతరలో పోతురాజుల విన్యాసం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమం లో యాదవ కులస్థులు దుబ్బాక శ్రీధర్, బొబ్బిలి దేవేందర్,బొబ్బిలి శ్రవణ్ కుమార్,జాల శ్రీను, పర్రెపాటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## బిఎస్‌పిలో చేరికలు

**ప్రజాపక్షం /హాలియా:** బహుజన సమాజ్ పార్టీలో నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి ఆయా పార్టీలకు చెందిన నాయకులు చేరినట్లు జిల్లా ఉపాధ్యక్షుడు రావులపాటి రవిశంకర్ తెలిపారు. ఆదివారం హాలియాలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో బిఎస్పి లో ఆయా మండలాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు బిఎస్పి సిద్ధాంతాలకు ఆకర్షితులై ఆ పార్టీలో చేరినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సోయల్ పాషా, ఇబ్రహీం షేక్, కలాం ,రమావత్ కిరణ్ ,ఎడవెల్లి అనిల్ కుమార్, అంజన్, వినోద్, విజయ్, గోపి నేతలు పాల్గొన్నారు.







## సురవరం అంతిమయాత్రలో గుండ్రాంపల్లి కామ్రేడ్స్

**ప్రజాపక్షం/చిట్యాల** : సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు అమరజీవి సురవరం సుధాకర్ రెడ్డి అంతిమయాత్ర హైదరాబాదులో జరిగింది. అమరజీవి సురవరం పార్థివ దేహానికి సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దుం భవన్ ప్రజల సందర్శన కోసం ఏర్పాటు చేశారు. సిపిఐ గుండ్రాంపల్లి గ్రామ శాఖ సభ్యులు హైదరాబాదుకు తరలివెళ్లి ఆయన పార్థివదేహానికి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బొడిగె సైదులు,జిల్లా యాదయ్య,మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, శాఖ సహాయ కార్యదర్శులు కేతరాజు అంజయ్య, సీమ అంజయ్య,సినియర్ నాయకులు జిల్లా లక్ష్మయ్య,బొడిగె బక్కశెట్టి,బొబ్బల శంకర్ రెడ్డి, గోపగోని శేఖర్,జిల్లా లింగస్వామి,పానగుల్ల శివ, బెధరకోట సైదులు,నమ్ముల స్వామి,గోపగోని కిరణ్,రత్నం లింగస్వామి,గోపగోని వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

### ఘన నివాళులు

సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి నల్లగొండ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు బొడిగె సైదులు,జిల్లా యాదయ్య పిలుపునిచ్చారు. గుండ్రాంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అమరజీవి మాజీ ఎంపి సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ గుండ్రాంపల్లి గ్రామానికి సురవరం కు గ్రామంలోని ప్రతి కార్యకర్తను పేరు పెట్టి పిలిచే అనుబంధం ఉందన్నారు. గ్రామంలో జరిగే పార్టీ కార్యక్రమంలో,అదేవిదంగా తెలంగాణ రైతంగా సాయుధ పోరాట స్మారక స్థూపం సురవరం చేతుల మీదనే ఆవిష్కరణ చేయడం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి జిల్లా సత్యం సహాయ కార్యదర్శి కేతరాజు అంజయ్య సీమ అంజయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్, గోపగౌని నరసింహ సిపిఐ నాయకులు జిల్లా, లక్ష్మయ్య, బొడిగె బక్కశెట్టి, బొబ్బల శంకర్ రెడ్డి,బెదరకోట సైదులు,గోపగోని శేఖర్, రత్నం లింగస్వామి,సీమ వెంకటేష్, కాసర్ల శంకర్, మాస్కు వెంకటేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి మృతి సిపిఐ పార్టీకి తీరనిలోటు అని సిపిఐ నకిరేకల్ నియోజకవర్గం కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సురవరం చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకరయ్య, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



# పేద ప్రజల నాయకుడు సురవరం

**ప్రజాపక్షం/కోదాడ:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అగ్రనేత, మాజీ ఎంపి, సిపిఐ మాజీ ఎంపి, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్‌రెడ్డి మరణం వామపక్ష, ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు అని, అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించి ప్రజల హక్కుల కోసం నిరంతరం శ్రమించిన కమ్యూనిస్టు పోరాటయోధుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చిలుకూరు నాయకులు షేక్ సాహెబ్ అలీ, చిలువేరు ఆంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, పిల్లుట్ల కనకయ్య, మండవ అచ్చయ్య, పోలోబోయిన గంగాధర్, బాలెబోయిన రవి, కన్నసాహెబ్, షేక్ హుస్సేన్, కొల్లు నాగేశ్వరరావు, ముక్క వీరబాబు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సీపీఐ అగ్రనేత, మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి మృతి పీడిత ప్రజలకు తీరని లోటని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కారయదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఆదివారం హైద్రాబాద్‌లోని మగ్ధూం భవన్‌లో ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనునిత్యం పేద ప్రజల తరుపున పోరాడారని, బీసీ సమస్యల సాధన కోసం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద చేసిన ప్రతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మద్దతు తెలిపారని గుర్తు చేశారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నల్గొండ మాజీ పార్లమెంట్ సభ్యుడు కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి మరణం సిపిఐ పార్టీకి తీరనిలోటు అని సిపిఐ కొండమల్లేపల్లి మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని చౌరస్తాలో సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి ఆయన సిపిఐ నాయకులతో కలిసి పూలమాలలు వేసి, నివాళులర్పించి, లాల్‌సలాం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కౌన్సిల్ మెంబర్ కల్లు చరణ్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి సోమ్లానాయక్, సహాయ కార్యదర్శి మల్లయ్యచారి, సోమ్లానాయక్, సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/యాదాద్రి :** కార్మిక, కర్షక, తాడిత, పీడిత, అణగారిన వర్గాల ప్రజల గొంతుకగా నిలిచిన సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటేరియన్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పేద ప్రజలకు తీరని లోటు అని బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని మగ్దుం భవన్‌లో అమరజీవి సురవరం సుధాకర్ రెడ్డి పార్థీవ దేహం పై పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులు అర్పించారు.

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** పేద ప్రజల నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ అన్నారు. భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలో మండల సహాయ కార్యదర్శి ఉడుత రాఘవులు అధ్యక్షతన సురవరం సుధాకర్ రెడ్డికి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, నాయకులు చిక్క బిక్షపతి, ముసునూరు చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ ఉడుత సత్యానారాయణ, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశం, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎనబోయిన విజయ్ కుమార్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** కమ్యూనిస్టు దిగ్గజం, భారత కమ్యూనిస్టు పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అఖిల భారత కమ్యూనిస్టు పార్టీగా,జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి మృతి అత్యంత బాధకరమని సిపిఐ నాయకులు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు దొడ్డ వెంకటయ్య అన్నారు. హిమాయత్‌నగర్‌లోని సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ముగ్దంభవన్‌లో నివాళులు అర్పించి రెడ్ సెల్యూట్ చేశారు. ఆయన వెంట రైతు సంఘం రాష్ట్ర నాయకురాలు దొడ్డ సీతమ్మ లున్నారు.

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక్ కాయం వద్దకు ఆదివారం సిపిఐ సంస్థాన్ సీపీఐ మండల సిపిఐ సీనియర్ నాయకులు ఆయన భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచగా మగ్దూం భవన్లో హాజరై కన్నీటి నివాళులు అర్పించారు. సురవరం జీవితం అజరామరమని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ మాజీ సర్పంచులు దేశిడి ప్రభావతి, నరేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనేత సురవరం సుధాకర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని జిల్లా సమితి సభ్యుడు బబ్బూరి శ్రీధర్ గౌడ్ అన్నారు. హైదరాబాద్ హిమాయత్ నగర్ సిపిఐ రాష్ట్ర కార్యాలయం ముగ్ధం భవన్ వద్ద ఆదివారం ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు రెండు పర్యాయాలు ఎంపీగా ప్రజలకు విశేషమైన సేవలు అందించారని కొనియాడారు.

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చరిత్ర ఉన్నంత కాలం సురవరం సుధాకర్ రెడ్డి సేవలను పేద ప్రజలు మరువరని భారత కమ్యూనిస్టు పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాదులోని సిపిఐ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సిపిఐ నాయకులు ఉడత రామలింగం, కొండూరు వెంకటేష్, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, రండి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/డిండి;** సిపిఐ తవక్లాపూర్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆదివారం సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి మాట్లాడుతూ సురవరం మరణం పార్టీ శ్రేణులకు, ప్రజా సంఘాలకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, మండల కార్యవర్గ సభ్యులు హుస్సేన్, గ్రామశాఖ సహాయకార్యదర్శి నవీన్, శ్రీను, హుస్సేన్, గ్రామశాఖ మహిళా కార్యదర్శి అనిత, నూనె రాములమ్మ, జయమ్మ, లింగమ్మ, మల్లేష్, గోపాల్, సైదులు, నాగరాజు, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు నరేష్, ఏఐవైఎఫ్ గ్రామశాఖ కార్యదర్శి మహేష్, సహాయ కార్యదర్శి ఆదిల్, సైదులు, గ్రామస్థులు గణేశ్వర్, దశరథం, ప్రేమయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/డిండి :** సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటేరియన్ సురవరం సుధాకర్‌రెడ్డి పార్థివ దేహాన్ని ప్రజా సందర్శనార్థం ఆదివారం హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్లో ఉంచారు. సిపిఐ డిండి మండల నాయకులు సురవరం సుధాకర్‌రెడ్డి పార్టీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ మెడికల్ కాలేజి వరకు అంతిమయాత్రలో పాల్గొని తమ ఆత్మీయ నేతకు కడసారి వీడ్కోలు పలికారు. వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి కనకాచారి, జిల్లా సమితి సభ్యులు వెంకటరమణ, శైలేష్, విజేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు రవీంద్రశర్మ, హుస్సేన్, వెంకటేశ్వర్లు, మండల సమితి సభ్యులు చక్రి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/దేవరకొండ;** సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, నల్గొండ మాజీ పార్లమెంట్ సభ్యులు, ఉత్తమ పార్లమెంటేరియన్ సురవరం సుధాకర్‌రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ ఆదివారం హైదరాబాద్‌లోని సిపిఐ కార్యాలయం మగ్దూమ్ భవన్‌లో ప్రజా సందర్శనార్థం ఉంచిన సురవరం సుధాకర్‌రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.


























# పేద ప్రజల యుగస్వరం సురవరం

**-సంతాప సభలో జితేందర్‌రెడ్డి**
**-సుధాకర్‌రెడ్డికి ఘన నివాళి**




**ప్రజాపక్షం/ఖమ్మం :** దేశ వ్యాప్తంగా పేద, కార్మిక వర్గాల గొంతుకగా చట్టసభలలో, బయట తన గళాన్ని, వాణిని వినిపించిన సురవరం సుధాకర్‌రెడ్డి ప్రజల యుగస్వరమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి తెలిపారు. బాల్యంలోనే తిరుగుబాటు పంథాను అవలంభించిన సుధాకర్‌రెడ్డి కడవరకు అదే పంథాను కొనసాగించారని ఆయన తెలిపారు. శుక్రవారం మరణించిన సిపిఐ జాతీయ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్‌రెడ్డి సంతాపసభ సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో జరిగింది. సురవరం చిత్రపటానికి సిపిఐ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శింగు నర్సింహారావు అధ్యక్షతన జరిగిన సభలో జమ్ముల జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా విద్యార్థి, యువజన ఉద్యమాలను నిర్మించారని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ కర్నూలు జిల్లా కార్యదర్శిగా ప్రారంభమైన ఆయన జీవితం రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు సాగిందన్నారు. సురవరం గొంతుక ప్రజల గొంతుకగా పని చేసిందని ఇటీవల కాలంలో భారత పార్లమెంటరీ వ్యవస్థలో గొప్ప అంశాలుగా చెప్పుకునే 18 సంవత్సరాలకే ఓటు హక్కు, సమాచార హక్కు చట్టం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సాధనలో సురవరం కీలక భూమిక పోషించారన్నారు. మార్క్సిస్టు మేధావిగా పేరుగడించిన ఆయన తుదిశ్వాస వరకు కమ్యూనిస్టుల ఐక్యత కోసం పరితపించారని జితేందర్‌రెడ్డి తెలిపారు. సాంప్రదాయ కమ్యూనిస్టు పార్టీ కుటుంబం నుంచి ఉద్యమ వారసత్వాన్ని స్వీకరించిన సురవరం భారత కమ్యూనిస్టు ఉద్యమంలో ఎందరికో ఆదర్శంగా నిలిచారని ఆయన తెలిపారు. సురవరం ఆయన సాధనకు నిరంతరం కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని జితేందర్‌రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లాతో సురవరానికి ప్రత్యేక అనుబంధం ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, పుచ్చకాయల కమలాకర్, వై. సాంబశివరెడ్డి, కూచిపూడి రవి, జిల్లా సమితి సభ్యులు నూనె శశిధర్, వరదా నర్సింహారావు, ఎస్‌కె సైదా తదితరులు పాల్గొన్నారు.

# సురవరం మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్‌రెడ్డి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ తెలిపారు. శుక్రవారం మృతి చెందిన సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ ఆదివారం సిపిఐ వన్‌టౌన్ శాఖ ఆధ్వర్యంలో ముస్తఫానగర్‌లో జరిగింది. ఈ సందర్భంగా సురవరం సుధాకర్‌రెడ్డి చిత్ర పటానికి పగడాల మల్లేష్‌తో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పగడాల మల్లేష్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ నాయకునిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన సురవరం సుధాకర్‌రెడ్డి అంచలంచెలుగా ఎదుగుతూ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగారన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం సాగించారన్నారు. రెండుసార్లు పార్లమెంట్ సభ్యునిగా పనిచేసి ప్రజల గొంతుకగా తన గళాన్ని పార్లమెంటులో వినిపించారన్నారు. ఎన్నో ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారన్నారు. తుదిశ్వాస వరకు నమ్మిన సిద్దాంతం కోసం కమ్యూనిస్టుగా పనిచేశారన్నారు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు, పార్టీకి తీరని లోటన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ కార్యదర్శి వరదా నర్సింహారావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు మాల కొండయ్య, మాడుగుల నాగేశ్వరరావు, ఎస్‌కె యాకూబ్, డివిజన్ల శాఖ కార్యదర్శులు జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, కారం సామెలు, వై. నాగరాజు, కాట్ల నర్సింహారావు, శీలం నాగేశ్వరరావు, రోశయ్య, గూడూరు వెంకటేశ్వర్లు , నారపోగు నాగమణి, సహదేవ్, మద్దెల శ్రీరాం దుర్గ , చిన్న లింగయ్య, పెద్ద లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్‌రెడ్డి మృతి పట్ల పలు పార్టీ నాయకుల సంతాపం





**ప్రజాపక్షం/వైరా:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆల్ ఇండియా మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి మృతి పట్ల వైరా సిపిఐ కార్యాలయంలో మండల సమితి ఆధ్వర్యంలో సంతాప సభ కార్యక్రమం పార్టీ మండల కార్యదర్శి యామాల గోపాలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యామాల గోపాలరావు సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, వైరా నియోజకవర్గ ఇంచార్జి యర్రా బాబు, సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు బొంతు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు కంకణాల అర్జున్‌రావు, టిడిపి పట్టణ అధ్యక్షులు బొల్లేపల్లి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బొల్లేపల్లి వెంకటేశ్వరరావు, మద్దెల రవిలతో పాటు పలు పార్టీ నాయకులు పాల్గొని సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సురవరం సుధాకర్‌రెడ్డి విద్యార్థి దశ నుండే కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులై భారతదేశంలో అనేక కార్మిక చట్టాలకు అధ్యయనం ఆద్యం పోసిన పీడిత తాడిత ప్రజల ఆశాజ్యోతి అని , ఆయన 1971లో సిపిఐ జాతీయ మండలికి ఎంపికయ్యారు. 1995, 2004లో ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి రెండు పర్యాంతరాలు పార్లమెంటు మెంబర్‌గా ఎన్నికై ప్రజల పక్షాన పోరాడి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు అన్ని విధాలు ఉపయోగపడే విధంగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రాష్ట్ర ప్రజలు ఫ్లోరైడ్ వాటర్ తాగి కాళ్ళు మెలికలు తిరిగిపోతూ ఉండటంతో చూసి చలించిపోయి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఫ్లోరైడ్ రహిత గ్రామాలుగా చూడాలని పోరాడి వాటర్ తీసుకొచ్చి ప్రజలకు త్రాగునీరు అందించిన ఘనత సురవరందేనని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు మిట్టపల్లి రాఘవరావు, గారపాటి అశోక్, కొండా రామకృష్ణ, మూట కొండా, మైక్ షరీ గంజినబోయిన తిరుమలయ్య, మోరు శ్రీనివాసరావు, మోర్ సామేలు, ఆళ్ల రాంబాబు, చింతపల్లి గోపాలరావు, జగదీష్, డేవిడ్‌రాజ్, యాకూబ్‌అలి, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ నియోజకవర్గ నాయకులు యల్లదండి బాబు, ఏఐటియుసి ఆటో యూనియన్ అధ్యక్షులు రామకృష్ణ, బాబురావు, గోపి, జమీలు, నవీన్, సైదులు, మునేసు, శివ, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు పొదిలి హరినాథ్, టిడిపి పట్టణ నాయకులు గుండ్ల నాగేశ్వరరావు, బోడేపూడి మురళి, నాయకులు రాంబాబు, ముత్తయ్య, రామకృష్ణ, టిఆర్ఎస్ మండల నాయకులు ఏదునూరి శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి రాయపూడి రవి, వడ్డెర సంఘం జిల్లా నాయకులు ఓర్సు నర్సింహారావు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## యూరియా కొరతను తీర్చండి

**-నేడు రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు**

**ప్రజాపక్షం/ఖమ్మం :** యూరియా కొరతను నివారించి రైతులకు సకాలంలో అందించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాల ముందు సోమవారం ఆందోళన నిర్వహించనున్నట్లు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు లు తెలిపారు. సకాలంలో యూరియా అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని రానున్న కొద్ది రోజుల్లో కొరత మరింత పెరిగే అవకాశం ఉందని రమేష్, గోవిందరావు లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్ష ప్రదర్శిస్తుందని అందులో భాగంగానే యూరియా కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం యూరియా కొరతను నివారించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా వ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళన నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## సురవరం ఓ విప్లవోద్యమ జ్ఞాపిక

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఓ తరం విప్లవోద్యమ జ్ఞాపిక సురవరం సుధాకర్‌రెడ్డి అని ఆయన మరణంతో మార్క్సిస్టు మేధావిని కోల్పోయామని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ, శాసన మండలి సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు. సురవరం మృతిపట్ల పువ్వాడ నాగేశ్వరరావు తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. విద్యార్థి దశ నుంచే సురవరంతో కలిసి పనిచేశానని ఆ తర్వాత ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యతలను సుధాకర్‌రెడ్డి స్వీకరించారని పువ్వాడ తెలిపారు. ఆరు దశాబ్దాల పాటు కలిసి పనిచేశామని తన జీవితాన్ని పోరాట చరిత్రగా మార్చుకున్న ఘనుడు ఆయన అని పువ్వాడ తెలిపారు. విషయ పరిజ్ఞానం సురవరానికి ఎక్కువని, గొప్ప వక్త, సమకాలిన రాజకీయాలలో తనదైన పంథాతో పనిచేసిన సురవరం నేటి తరానికి మార్గదర్శి అన్నారు. సురవరం ఆశయాలను, ఆకాంక్షలను నేటి తరం ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే సరైన నివాళి అన్నారు.

## ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ ఎన్నిక



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగర ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులు జి. సీతారాంరెడ్డి, కె. శ్యామేందర్‌రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ మెకానిక్ లను ఘనంగా సత్కరించారు. అనంతరం సీతారాంరెడ్డి మాట్లాడుతూ ట్రాక్టర్ మెకానిక్‌ల నైపుణ్యతను పెంచేందుకు కంపెనీల ఆధ్వర్యంలో వర్క్‌షాపులను నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్క మెకానిక్ అసోసియేషన్‌లో సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. సభ్యత్వం ఉన్న ప్రతి మెకానిక్‌కు కార్మిక శాఖ లేబర్ కార్డులు అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తారకరామ ఆటో నగర్ అధ్యక్షులు మహంకాళి మల్లికార్జున్, కేసగాని రవి, భీముడు, ఎస్‌కె పాషా, పగడం ప్రసాద్, ఎస్‌కె ఇబ్రహీం, సత్యనారాయణమూర్తి, నాగయ్య, కాశీగౌడ్, సైదారావు, వంశీకృష్ణ, వెంకటరెడ్డి, ఆదినారాయణ, చారి, శ్యామ్, మెకానిక్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డ్రైవర్ల సంఘం సమావేశం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం సంఘం కార్యాలయం నందు నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటీవల పదవి విరమణ పొందిన డ్రైవర్లు బండ్ల నర్సయ్య, మోహన్ లను ఘనంగా సన్మానించారు. అనంతరం సొసైటీ మహాజన సభ నిర్వహించారు. ఈ సమావేశంలో కోర్టు నుంచి వచ్చిన ఇంటిరియమ్ గురించి సభ్యులకు తెలిపారు. త్వరలోనే ప్లాట్లు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సొసైటీ ఛైర్మన్ సలీం, ముఖ్య సలహా దారుడు కె. కోటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సుధాకర్‌రెడ్డికి నివాళి



**ప్రజాపక్షం/వైరా:** సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి పార్థివదేహానికి డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, ఖమ్మం జిల్లా ఓబిసి అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు తదితరులు ఉన్నారు.

## నివాళులర్పించిన చంద్రావతి



వైరా మాజీ శాసనసభ్యురాలు బానోతు చంద్రావతి ఆదివారం హైదరాబాద్‌లోని మూఖ్దూం భవన్‌లో సిపిఐ అగ్రనేత, నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్‌రెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సురవరం సుధాకర్‌రెడ్డి కుటుంబానికి ఆమె ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బడుగు, బలహీన వార్గల అభ్యున్నతికి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసి పరిష్కరించిన వ్యక్తి సురవరం సుధాకర్‌రెడ్డి అని ఆమె అన్నారు.

# రైస్‌మిల్ నిర్వాహకుడి రాయబారం..!



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్‌లో గల ఓ రైస్‌మిల్‌పై ప్రజాపక్షం వరుస కథనాలు ప్రచురిస్తున్న విషయం పాఠకులకు విధితమే..ఆ రైస్‌మిల్‌తో పరిసర ప్రాంతాల నిర్వాసితులు పడుతున్న సమస్యలపై వారి గొంతుకగా అక్షరమే ఆయుధంగా అండగా నిలబడింది. ఈ నేపథ్యంలో రైస్‌మిల్ సాక్షిగా సాగుతున్న అవకతవకలను వెలుగులోకి తీసుకువచ్చింది. ఇవి ప్రజలలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. దీంతో సదరు రైస్‌మిల్ నిర్వాహకుడు కట్టు కథలుగా చిత్రీకరించేందుకు పావులు కదిపాడు. ఇందుకోసం కొందరు రాజకీయ బ్రోకర్లతో నిర్వాసితుల సమస్యను పక్కదారిపట్టించేలా? ఆరోపణలకు తెరలేపాడు. ఇవి ప్రజాక్షేత్రంలో ఆధారాలతో సహా నిరూపితమవ్వడంతో కుట్ర బెడిసికొట్టింది. నానాటికి ఇటు ప్రజలలో అటు అధికారులలో పలుచనవుతుండటంతో కొత్త పథకాన్ని రచించాడు. ఈ సారి ఏకంగా నిర్వాసితుడిని తన రైస్‌మిల్లులోకి పిలిపించుకొని తనకు సపోర్టుగా ఉండాలని బుజ్జగించాడు. రైస్‌మిల్

**-బాధితులతో మంతనాలు**
**-ఫిర్యాదు చేయకండి..**
**మీ అవసరాలు తీరుస్తా అని వేడుకోలు**

తోటి సమస్య అవాస్తవమని, ప్రెస్‌మీట్ పెడతాను మీరంతా నాకు అండగా నిలవాలని కోరాడు. అనారోగ్య సమస్యలు ఉంటే వైద్యానికి డబ్బులు సైతం ఇస్తానని డబ్బు ఆశ చూపే ప్రయత్నం చేశాడు. అంతేకాకుండా ఇక రైస్‌మిల్ సమస్య ఉండదని ఫంక్షన్‌హాల్ కట్టుకుంటున్నానని, మీకు అండగా ఉంటానని తీయ్యని మాటలు వల్లే వేయసాగాడు. దీనిపై సదరు నిర్వాసితుడు సమస్య ఉందని పత్రిక దృష్టికి తామే చెప్పామని బదులిచ్చాడు. ఇప్పుడు సమస్య లేదని తామేలా? చెబుతామంటూ.. ఎదురు ప్రశ్నించడంతో ఆలోచించుకోమని చెప్పినట్టు తెలిసింది.

### కొసమెరుపు...

సదరు రైస్‌మిల్ ద్వారా నిర్వాసితులకు ఎటువంటి సమస్య లేదు. వాణిజ్య పన్నుకు బదులు నివాస పన్ను కడుతుండటం తప్పుడు ఆరోపణ. అసలు తన రైస్‌మిల్ మూడు నెలల నుండి నడవడం లేదు. 30సంవత్సరాలుగా లేని సమస్య ఇప్పుడే ఎందుకు?. ఇవన్నీ సదరు రైస్‌మిల్ నిర్వాహకుడు చేసుకుంటున్న ప్రచారం..మరి అలాంటప్పుడు వార్తలు అవాస్తవమని చెప్పాలని నిర్వాసితుడిని పిలిచి రాయబేరాలు చేయాల్సిన అవసరమైతే లేదు. ఈ తీరును బట్టి రైస్‌మిల్ నిర్వాహకుడి వ్యవహారం ఏమిటనేది ప్రజలకు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని స్పష్టం అవుతుంది.

# సునంద సాహిత్య సేవ అద్వితీయతం



**-ఘనంగా పురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవం**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** పురిమళ్ల సునంద చేస్తున్న సాహిత్య సేవ అభినందనీయమని వర్ధమన రచయితలు, బాల కవులను ప్రోత్సహించడం గర్వించదగిన విషయమని ప్రముఖ విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు తెలిపారు. పురిమళ్ల ఫౌండేషన్ ఏడవ వార్షికోత్సవం స్థానిక మంచి కంటి భవన్‌లో ఆదివారం జరిగింది. నామ పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సభలో మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏడేళ్లుగా సాహిత్య రంగంలో వివిధ సేవలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. రానున్న కాలంలో సాహిత్య అభివృద్ధికి పురిమళ్ల ఫౌండేషన్ మరింత కృషి చేయాలని శ్రీనివాసరావు ఆకాంక్షించారు. ఏడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బోగోజు సముద్రమ్మ, పురుషోత్తం స్మారక పురస్కారాన్ని ప్రముఖ రచయిత మాల్యశ్రీకి అందించారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు పురస్కారాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రమఖ కవులు రవిమారుత్, ఆనందచారి, కృష్ణమూర్తి, అక్షరాల తోవ నిర్వాహకులు దాసరోజు శ్రవణ్, కవయిత్రి తాళ్లూరి లక్ష్మి, కవులు దేవేంద్ర, కె. వెంకటయ్య, సయ్యద్ షఫీ, అయినాల సైదులు, మేడగాని శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# భార్యపై మారణాయుధంతో దాడి చేసిన భర్త

**- తీవ్ర రక్తస్రావంతో అపస్మారక స్థితిలోకి బాధితురాలు**
**- హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన స్థానికులు**
**- సంఘటన స్థలానికి చేరుకుని**
**విచారణ చేపట్టిన రూరల్ ఎస్సై**





**ప్రజాపక్షం/ మధిర :** కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యపై ఆగ్రహానికి గురైన భర్త మారణాయుధంతో ఆమెపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మండల పరిధిలోని మాటూరు గ్రామం బిసికాలనీలో జరిగింది. శనివారం అర్ధరాత్రి జరిగిన సంఘటన సంబంధించి వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చిల్ల సూర్యనారాయణ ప్రైవేట్ లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవన సాగిస్తున్నాడు. అరకొర ఆర్థిక సమస్యలు కుటుంబ భారంతో భార్యాభర్తల మధ్య నెలకొన్న మనస్పర్థల నేపథ్యంలో శనివారం డ్రైవర్ విధులకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చిన భర్త సూర్యనాయణ(32) భార్య సాయి నాగలక్ష్మి (26)తో చిన్న సమస్యపై ఘర్షణపడ్డారు. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి గురైన సూర్యనారాయణ అందుబాటులో ఉన్న మారణాయుధంగా ఉన్నట్లు గుర్తించిన వస్తువుతో భార్యపై దాడికి దిగినట్లు, ఈ దాడిలో నాగలక్ష్మి మెడపై బలమైన ఘాట్లు పడి రక్తస్రావం కావడంతో బాధితురాలు కేకలు వేసుకుంటూ ఇంట్లో నుండి రోడ్డుపైకి వచ్చి కింద పడిపోవడంతో బయటికి వచ్చిన స్థానికులు 108 అంబులెన్స్ సహాయంతో ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. నాగలక్ష్మి పై మెడపై బలమైన గాయంతో తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సంఘటన జరిగిన సమాచారాన్ని తెలుసుకున్న రూరల్ ఎస్సై లక్ష్మి భార్గవి సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ నిర్వహించారు. స్థానికులతో ఆదివారం ఉదయం మరోసారి పరిశీలన సందర్భంగా విచారణ నిర్వహించి నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సూర్యనారాయణ దంపతులకు ఇద్దరు మగ పిల్లలు ఉండగా ప్రస్తుతం నాగలక్ష్మి గర్భవతిగా ఉన్నట్లు సమాచారం. బాధితురాలు అమాయకురాలుగా అణుకువగా ఉంటుందని, సూర్యనారాయణ ఆమెపై గతంలో కూడా దాడి చేసి కొట్టినట్లు సమాచారం. అనంతరం గ్రామంలో ఈ సంఘటనపై పలు విధాలుగా చర్చించుకోవడం గమనార్హం.

# వెలగపూడి కుటుంబానికి తుమ్మల పరామర్శ



**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** సీనియర్ నాయకులు, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ వెలగపూడి శివరాంప్రసాద్ ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. ఆదివారం ఆయన స్వగ్రామమైన సిరిపురంలోని ఆయన కుటుంబాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తన రాజకీయ జీవితంతో తన వెంట ప్రధానంగా నడిచిన వ్యక్తిగా వెలగపూడి శివరాంప్రసాద్ చేసిన సేవలను కొనియాడారు. శివరాంప్రసాద్ మృతి వారి అనుచరులకు తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొండితోక సుధాకర్, చెరుకూరి నాగార్జున పాల్గొన్నారు.

# సన్‌రైజ్ సేవలు ప్రశంసనీయం



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** సన్‌రైజ్ అభ్యుదయ సేవా సంస్థ చేపడుతున్న సేవలు ప్రశంసనీయమని తల్లాడ ఎంపిడివో ఏనుగు సురేష్‌బాబు తెలిపారు. సన్‌రైజ్ ఆధ్వర్యంలో రఘునాథపాలెం మండల పరిధిలోని చింతగుర్తిలో అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు, ఫ్యాన్, కుక్కర్, ర్యాక్, వాటర్ క్యాన్ తదితర రూ. 15వేల విలువైన వస్తువులను అందించారు. ఏనుగు కిరణ్‌బాబు జన్మదిన సందర్భంగా ఈ వితరణ చేసినట్లు సన్‌రైజ్ సంస్థ తెలిపింది. ఈ కార్యక్రమానికి హాజరైన సురేష్ బాబు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పన ప్రధానమైందని ఆ విషయంలో ఇతోధిక సేవలు అందిస్తున్న సన్‌రైజ్ సంస్థ సేవలు అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవలను అందించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాలతి దాస్, సంస్థ ప్రతినిధులు, అంగన్ వాడీ టీచర్ కవిత, ఆయా తదితరులు పాల్గొన్నారు.

# అమర్ రహే నినాదాల మధ్య సురవరానికి అంతిమ వీడ్కోలు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనేతల్లో ఒకరు మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్‌రెడ్డి అంతియ యాత్ర ఆదివారం జరిగింది. అమర్ హై నినాదాల మధ్య సురవరం పార్థివ దేహన్ని కుటుంబ సభ్యుల సమక్షంలో పార్టీ నేతలు గాంధీ ఆసుపత్రికి అప్పగించారు. అంతకు ముందు మగ్దుం భవన్‌లో వేలాది మంది సురవరం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వివిధ పార్టీల నేతలు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. మగ్దుం భవన్ నుంచి వేలాది మందితో అంతిమ యాత్ర ప్రారంభమైంది. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల అమర్ రహే నినాదాలు, రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు నడుమ అధికార లాంఛనాలతో సాగింది. ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా సురవరం సుధాకర్‌రెడ్డి సంతాప సభను నిర్వహించి నివాళులర్పించారు. జిల్లా కేంద్రాలతో పాటు మండల కేంద్రాలు, ఉద్యమ గ్రామాల్లో ఆయనకు నివాళులర్పించి సంతాప సభలు నిర్వహించారు.

# రాజ్యాంగంపై అవగాహన



**ప్రజాపక్షం/ బోనకల్ :** రాజ్యాంగ విద్య ప్రజలకు అందిస్తే కొందరికి ప్రమోదంగా ఇంకొందరికి ప్రమాదంగా ఉంటుందని పల్లె ప్రపంచ ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో జరిగిన స్టడి సర్కిల్‌లో రాజ్యాంగ అధ్యయనం ఎవరికి ప్రమోదం, ఎవరికి ప్రమాదం అనే అంశంపై మాట్లాడారు. ప్రకృతి విధ్వంసం లేని అందరికి సమాన అవకాశాలు కల్పించే అభివృద్ధిని కోరుకునేవారు రాజ్యాంగాన్ని పరిరక్షించాలని పోరాడుతున్నారన్నారు. పౌరులకు హక్కులతో పాటు విధులను, బాధ్యతలపై అవగాహన కల్పిస్తే చైతన్యం పెరిగి మెరుగైన సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. అన్నివర్గాల ప్రజలు రాజ్యాంగంపై అవగాహన పెంచుకుని రాజ్యంగ విలువలను కాపాడుకోకపోతే దేశ మనుగడ ప్రమాదంలో పడుతుందన్నారు. ప్రజాస్వామ్యం మెరుగు పడాలంటే ఓటు విలువను ప్రచారం చేయాలని ఎన్నికల సంఘం స్వతంత్రంగా రాజ్యంగ బద్ధంగా వ్యవహరించాలన్నారు. రాజ్యాంగ మౌళిక స్వరూపం మార్చే, ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లే కుట్రపూరిత చట్టాలను తెచ్చే ప్రయత్నాలను ప్రజాస్వామికవాదులు ప్రజల మద్దతుతో పోరాటాల ద్వారా తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు, చింతలచెర్వు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, ఎరగాని కృష్ణవేణి, చలుమల హరికిషన్‌రావు, బొప్పాల రమేష్, గండు సైదులు, ఉప్పరశ్రీను పాల్గొన్నారు.

# సందడిగా మారిన పెద్దమ్మతల్లి దేవాలయం



**ప్రజాపక్షం/పాల్వంచ :** మండల పరిధి కేశవాపురం, జగన్నాథపురం గ్రామాల మద్యన కొలువై ఉన్న ( శ్రీ కనకదుర్గ ) పెద్దమ్మతల్లి దేవాలయం ఆదివారం అధిక సంఖ్యలో వచ్చిన భక్తులతో సందడిగా మారింది. భక్తుల అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఒడిబియ్యం, చీరలు, కనుములు తదితర మొక్కులు చెల్లించుకొన్నారు. అదే విధంగా ఆలయ ఆవరణంలో గల శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి అభిషేకములు నిర్వహించారు. క్యూలైన్‌లో భక్తులకు మంచినీటి వసతి, ఉచిత పులిహోర ప్రసాద వితరణ చేశారు.